


బుధవారం 24 డిసెంబర్ 2025 | పేజీలు : 10


# ప్రయారిటీ రంగాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

డిఆర్ఓ పద్మజారాణి

రుణాల లక్ష్యాల సాధనపై సమీక్ష




3లో

# అధికారుల నాటకం రాజకీయ నాయకుల అక్రమం

- ఎమ్మెల్యే అనుచరులతో అక్రమ ఇసుక రవాణా
- ఇందిరమ్మ ఇళ్లకు, గుడికి, బడికి ఇసుక ఇస్తలేరు
- హైదరాబాద్. బీదర్ కు ఇసుక రవాణా
- అక్రమ ఇసుక రవాణా పై బిఆర్ఎస్ పోరాటం .
- కలెక్టర్ ఎస్పీ లకు పిర్యాదు
- 3 ఈటాఛిలు, కంటైనర్ సిజ్
- కొల్చారం పి ఎస్ కు తరలింపు
- అక్రమార్కుల ఆటలు సాగనివ్వం
- జిల్లా అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి. ఎమ్మెల్యే సునీతా రెడ్డి

45 రోజులుగా ఇసుక తరలిస్తిన్న పట్టించు కోని రెవిన్యూ,పోలీస్ , ఇరిగేషన్ , ఫారెస్ట్ అధికారులు.ఎలాంటి అనుమతులు లేకుండా ఎమ్మెల్యే తన అనుచరులతో అక్రమ రవాణాకు పాల్పడుతున్నాడు.ఇదేమిటని అడిగిన వారి పైన ఎమ్మెల్యే అనుచారులు బెదిరింపులకు పాల్పడుతున్నారని బీఆర్ఎస్ మెదక్ జిల్లా అధ్యక్షురాలు యం పద్మా దేవేందర్ రెడ్డి ఆరోపించారు.







2లో

## అయుత చండీయాగంలో రెండో రోజు ఘనమైన ఆధ్యాత్మిక వైభవం

- దేవీ తత్త్వాన్ని విశదీకరించిన పద్మశ్రీ, పీఠాధిపతి బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణి శర్మ
- ఆధ్యాత్మిక మహోత్సవానికి హాజరైన మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు
- శ్రీ లలితా పరమేశ్వరి ఆలయ నిర్వాహకులు సోమయాజుల రవీంద్ర శర్మ



2లో

## గుణాత్మకమైన విద్య బోధన అందించాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు**



కొల్చారం (ప్రజాజ్యోతి) డిసెంబర్ 23: విద్యార్థులు పదవ తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించేలా నాణ్యమైన బోధన అందాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఉపాధ్యాయులకు సూచించారు.మంగళవారం కొల్చారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు.పదో తరగతి విద్యార్థుల సామర్థ్యాలను ప్రశ్నలు జవాబుల రూపంలో పరీక్షించారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. అక్కడ జరుగుతున్న విద్యాబోధన, ఉపాధ్యాయు లు, విద్యార్థుల సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు గుణాత్మకమైన విద్య బోధన అందించడంతో పాటు సమయానికి నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలన్నారు. పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పాఠశాలల తరగతి గదులు, పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచి, పిల్లలకు అనువైన వాతావరణాన్ని కల్పించాలని, పరీక్షలు సమయం సమీపిస్తున్న తరుణంలో ఉత్తీర్ణత శాతం మెరుగు పర్చుటకు ప్రత్యేక క్లాసులను నిర్వహించి, పిల్లలలో ఏకాగ్రతను పెంచుటకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి, వారి అభ్యున్నతికి పాటుపడాలని, పరీక్షల సమయం దగ్గర పడుతున్నందున విద్యార్థులు చదివి మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు.

# అధికారుల నాటకం. రాజకీయ నాయకుల అక్రమం

**మెదక్ ( ప్రజాజ్యోతి ) డిసెంబర్ 23 :** మెదక్ మండలం సంగాయి గూడ తండా హల్దీ వాగులో అధికార పార్టీ నాయకులు రోడ్ వేసి మరి 45 రోజులుగా అక్రమంగా ఇసుకను జహీరా బాద్, బీదర్, హైదరాబాద్ తరలిస్తున్నరు.వాగులో క్వారీ ఏర్పాటు చేసుకొని ఇసుక తరలిస్తున్నారు. మంగళ వారం హల్ది వాగు వద్దకు వెళ్లి ఇసుక తరలింపు ప్రాంతాన్ని మాజీ డిప్యూటీ స్పీకర్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం.పద్మ దేవేందర్ రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి,ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి. సుభాష్ రెడ్డి, నాయకులు కంఠరెడ్డి. తిరుపతి రెడ్డి,మెదక్ మండల పార్టీ అధ్యక్షులు యం. అంజ గౌడ్,మండల నాయకులు తదితరులు పరిశీలించారు. హల్ది వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని ఖండిస్తూ హల్ది వాగు వద్ద నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గత నెల 45 రోజులుగా ఇసుక దొంగ రవాణా జరుగుతోంది. ఇక్కడున్న అధికారులు, పోలీసులు, శాసనసభ్యులు, కాంగ్రెస్ నాయకులకు వత్తాసు పలుకుతున్నారు. ఇక్కడి ఇసుకను హైదరాబాద్, బీదర్‌కి తరలించేస్తున్నారు. రాత్రికి రాత్రి పెద్ద పెద్ద హిటాచిలు పెట్టి, వేల టిప్పర్ల ద్వారా తరలించేస్తున్నారు. ఇక్కడ రోడ్లు ఖరాబైనా పట్టించుకోవట్లేదు. ఇక్కడ పంటలకు నీళ్లు నిలవకపోతే పంటలకు, రైతులకు నష్టం జరుగుతుంది అనే సోయి లేకుండా అనేక వేల టిప్పర్లలో హైదరాబాద్ నగరానికి ఇసుక తరలిస్తున్నారు. కానీ, ఇక్కడ ఇందిరమ్మ ఇళ్లకు, గుడికి, బడికి ఇసుక ఇస్తలేరు. ఎటువంటి ప్రభుత్వ పనులూ జరగట్లేదు. వాటికి ఇసుక లేదు. కానీ, బీదర్‌కి, హైదరాబాద్‌కి మాత్రం ఇసుక తరలిస్తున్నారు. నవంబర్ 21 తేదీన కలెక్టర్ రాహుల్ రాజ్ ను కలసి రిప్రజెంటేషన్ ఇచ్చి ఇసుక రవాణాను, దందాను ఆపాలని కోరినప్పటికీ ఎటువంటి స్పందన లేదు. గ్రామపంచాయితీ ఎన్నికలు జరిగిపోయిన తర్వాత యాక్షన్ తీసుకుంటారని అనుకున్నాం. కానీ, ఇప్పుడు ఇంకా ఎక్కువ చేస్తున్నారు. నిజనిర్ధారణ కమిటీ మేం వస్తున్నామని తెలిసి, మమ్మల్ని రాకుండా అడ్డుకట్టలు వేసి, ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేశారు. కానీ, ఈ అడ్డుకట్టలేమీ మమ్మల్ని ఆపలేవు. మెదక్, నర్సాపూర్ నియోజకవర్గాల ప్రజలకు ఉపయోగపడే ఇసుక ఇది. దీన్ని తరలిస్తే






రైతులకు నష్టం జరుగుతుంది. కాంగ్రెస్ ఎమ్మెల్యేగా అధికారం ఇచ్చింది ఈ ఇసుకను దోచుకోవడానికేనా? అని మేం ప్రశ్నిస్తున్నాం. రేవంత్ రెడ్డి నుంచి మంత్రులు, ఎమ్మెల్యేలు ఏం దొరికితే అది దోచుకుని తెలంగాణకు నష్టం చేస్తున్నరు. ఇంత జరుగుతున్నా అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు. పోలీసు డిపార్ట్ మెంట్ కూడా పట్టించుకున్న పాపాన పోలేదు. వేల టిప్పర్లు ఇక్కడ నడుస్తుంటే ప్రజలు ఆపే ప్రయత్నం చేస్తే వాళ్లను చంపేస్తామని బెదిరించడం, వాళ్లమీద పోలీసు కేసులు పెడతామని బెదిరించడం ఎంతవరకు సమంజం? కలెక్టర్‌కి, పోలీసులకు ఇవి కనబడ్తలేవా? మళ్లా ఇంత ఇసుక రవాణా జరుగుతోందని ప్రజలు, రైతులు మొత్తుకుంటా ఉంటే వాళ్లే మేం ఇసుక రవాణాను ఆపేస్తాం అని ప్రెస్ స్టేట్‌మెంట్లు ఇస్తున్నారు. కలెక్టర్, ఎస్పీకి చెప్పినట్లు యాక్షన్ చేస్తున్నారు. వాళ్ల సపోర్ట్ తోనే ఇసుక పోతోంది. ఇసుక కొడుతోందే వాళ్లు. మళ్లీ వాళ్లే దొంగే దొంగ అన్నట్లుగా ఇసుక రవాణాను అరికడతాం అంటూ నాటకాలు, బూటకాలు ఆడుతున్నారు. ఇసుక పోతే రైతులకు నీళ్లు ఆగవు. నీళ్లు నిలిచే పరిస్థితి ఉండదని అన్నారు. మెదక్ ఎమ్మార్వో లక్ష్మణ్ ఎస్ఐ లింగం సంఘటన స్థలానికి వచ్చారు. ఇన్ని రోజులుగా ఇసుక రావన్న జరుగుతున్న మీరు ఏం చేస్తున్నారని వారిని పద్మ దేవేందర్ రెడ్డి ప్రశ్నించారు. వెంటనే హిటాచిలను టిప్పర్లను స్వాధీనం చేసుకొని సీజ్ చేయాలని సూచించారు. ముందస్తు సమాచారం తెలుసుకొని అక్రమ ఇసుక రవాణా ఆపివేసి హల్దీ వాగులోకి వెళ్లకుండా పెద్ద గుంతలు తీసి హిటాచీలను కొంగోడు శివారులో పెట్టారు. అక్కడికి బిఆర్ఎస్ బృందం చేరుకొని స్థానిక కొల్చారం తహసీల్దార్ శ్రీనివాస్ చారి ఎస్ఐ అహ్మద్ మోహినోద్దీన్ కి సమాచారం అందివ్వగా సంఘటన స్థలానికి చేరుకున్న తహసీల్దార్, ఎస్సై ఒక కంటైనర్ ను ఎలాంటి నెంబర్ ప్లేట్ అధరాలు లోని 3 హిటాచిలను సీజ్ చేసి కొల్చారం పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం బిఆర్ఎస్ బృందం మెదక్ కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ రాహుల్ రాజును కలిసి 45 రోజులుగా అక్రమ ఇసుక రవాణా చేస్తున్న అధికారులు పట్టించు కోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. హల్దీ వాగుల నుండి ఇసుకను తరలిస్తున్న ప్రాంతాన్ని వేసిన రోడ్ ఫోటోలను వీడియోలను కలెక్టర్కు చూపించారు. వెంటనే అక్రమ ఇసుక రవాణాలను అరికట్టేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను విజ్ఞప్తి చేశారు. లేనియెడల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు యం. లావణ్య రెడ్డి, మెదక్ మండల పార్టీ అధ్యక్షులు ఎం అంజ గౌడ్, మాజీ ఎంపీపీ కొత్తపల్లి . కిష్టయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి,పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ళ ఆంజనేయులు,మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కౌన్సిలర్లు,మండల,పట్టణ నాయకులు తదితరులు ఉన్నారు.



## నూతన సర్పంచ్ ను సన్మానించిన మాజీ ఎంపీటీసీ, మాజీ సర్పంచ్

**సిర్గాపూర్ డిసెంబర్ 23(ప్రజాజ్యోతి):**సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని పోచపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో నూతన సర్పంచ్ విజయం సాధించిన అబ్బాస్ అలీ మారుతీని గ్రామ మాజీ ఎంపీటీసీ కృష్ణ గౌడ్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ రాములు శాల్వాతో సన్మానించిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నూతన సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధి కోసం పాటుపడతారని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## అయుత చండీయాగంలో రెండో రోజు ఘనమైన ఆధ్యాత్మిక వైభవం

**తూప్రాన్ ప్రజా జ్యోతి డిసెంబర్ 23**

తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని వెంకటపురం గ్రామం శ్రీ లలితా పరమేశ్వరి దేవి ఆలయంలోఅయుత చండీయాగం రెండో రోజు ఆధ్యాత్మిక శోభతో ఘనంగా కొనసాగింది. యాగశాలలో ఉదయం నుంచి ఆవాహిత స్థాపిత పూజలు, హవనాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీ గణపతి హవనం, రుద్ర హవనం, చండీ హవనం, మూలమంత్ర హవనాలు వేదోక్తంగా నిర్వహించడంతో యాగశాల మార్మోగింది.ఈ కార్యక్రమంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత, బృహద్విసహస్రావధాని, అవధాన సరస్వతీ పీఠం పీఠాధిపతి బ్రహ్మ శ్రీ మాడుగుల నాగఫణి శర్మ గారు "దేవీ వైభవం" అంశంపై ప్రవచనం చేసి భక్తులను ఆధ్యాత్మికంగా అలరించారు. అనంతరం శ్రీమతి కొరిడె హరిణాపవన్ గారి గేయరామాయణం హరికథా శ్రవణం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.కార్యక్రమంలో చిన్నారి సర్వజ్ఞ చేసిన కూచిపూడి నృత్య ప్రదర్శన ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేసింది. అనంతరం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ అర్చకులచే మహా లింగార్చన నిర్వహించారు. సాయంకాలం ప్రదోష పూజ అనంతరం మహామంత్ర పుష్పం ఘనంగా నిర్వహించారు.




ఈ ఆధ్యాత్మిక మహోత్సవంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు పాల్గొని యాగ కార్యక్రమాలకు విశేషంగా మద్దతు తెలిపారు. పెద్ద సంఖ్యలో మహిళలు కుంకుమార్చనల్లో పాల్గొని అమ్మవారి కృపను పొందారు.

అయుత చండీయాగం రెండో రోజు కార్యక్రమాలు భక్తులతో కళకళలాడుతూ దైవానుభూతిని పంచాయి.



# నల్లవాగు ప్రాజెక్ట్ కుడి కాలువ నీటి విడుదల: ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి

**సిర్గాపూర్ డిసెంబర్ 23(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని నల్లవాగు ప్రాజెక్ట్ కుడి కాలువ ద్వారా నీటిని రైతుల పంట సాగు కొరకు ఇరిగేషన్ అధికారులతో కలిసి మంగళవారం నీటినీ విడుదల చేసిన ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు ఇరిగేషన్ సీఈ శ్రీనివాస్, ఏఈ, శంకర్ సెట్ మున్సిపల్ మాజీ చైర్మన్, సంగన్న న్యాయవాది, నరసింహ రెడ్డి సీడీసీ మాజీ చైర్మన్, శ్యామ్ ముదిరాజ్, బండారి సాయిలు, నరేందర్, సర్పంచ్లు మోహన్ రెడ్డి, వీర చారి, తదితర కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఆశ వర్కర్లకు లెప్రసీ పోలియో పెండింగ్ డబ్బులు ఇవ్వాలి ఫిక్స్డ్ వేతనం ఇవ్వాలి



**జహీరాబాద్, డిసెంబర్ 23( ప్రజా జ్యోతి న్యూస్)** నిత్యం గ్రామాలలో అనేక వై నిత్యం గ్రామాలలో వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న ఆశా వర్కర్లకు కనీస వేతనాలు ఇవ్వకుండా ఫిక్స్డ్ వేతనం ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం అనేక రకాల పనులు చెబుతూ చేసిన పనులకు కూడా పారితోషికాలు డబ్బులు చెల్లించకుండా మళ్ళీ అదనకు పని చేయించడం సరైనది కాదని పెండింగ్ లో ఉన్న లిప్రాసి పోలియో డబ్బులు కూడా ఇవ్వకుండా మళ్ళీ సర్వేలు నిర్వహించాలని సరైంది కాదని పెండింగ్లో ఉన్న పోలీసులు డబ్బులు ఇవ్వాలని ఫిక్స్డ్ వేతనం ఇవ్వాలని జిల్లా సహాయ కార్యదర్శి మహిపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు ఆశా యూనియన్ (సీఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈరోజు పెండింగ్ లేపేసి, పోలియో డబ్బులను, ఫిక్స్డ్ వేతనాలను ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈరోజు పీహెచ్ సి ల ముందు ధర్నా వినతిలలో భాగంగా జహీరాబాద్ టౌన్ లో జరిగిన ధర్నాలో మహిపాల్ మాట్లాడుతూ గ్రామాలలో అనేక రకాల పనులు చేసే ఆశాలకు కనీస వేతనాలు ఇవ్వకుండా, ఫిక్స్డ్ వేతనం, కనీసం పెండింగ్ లో ఉన్న లేప్రసి డబ్బులు కూడా ఇవ్వకుండా శ్రమ దోపిడీ చేయడం సరైనది కాదని తక్షణమే ఆశాల పెండింగ్ డబ్బులు ఇచి ఫిక్స్డ్ వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనట్లయితే ఆందోళన ఉధృతం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో ఆశా యూనియన్ (సీఐటీయూ) నాయకులు క్లస్టర్ అధ్యక్షులు నందమ్మ, నాయకులు ఆర్. విజయ, ప్రిస్కిల్ల, తదితరులున్నారు.

# సంగారెడ్డి ఫతే ఖాన్ దర్గా ఉర్సు ఉత్సవ ఏర్పాట్ల పై వక్ఫ్ బోర్డు, మున్సిపల్, విద్యుత్ అధికారులు, మైనార్టీ నాయకుల తో జగ్గారెడ్డి సమీక్ష సమావేశం

**వచ్చే నెల జనవరి 9,10,11 వ తేదీలలో జరగనున్న ఫతే ఖాన్ దర్గా ఉర్సు ఉత్సవాలు**

**ఫతేఖాన్ దర్గా ఉర్సు ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీ గా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచన**

**...ఉర్సు సందర్భంగా ఫతే ఖాన్ దర్గా తో పాటు పరిసరాలు అంతటా, నాల్సాబ్ గడ్డ నుండి పాత బస్టాండ్ వరకు, జేసీ ఇంటి నుండి ఫతే ఖాన్ దర్గా వరకు, కోర్టు నుండి నాల్సాబ్ గడ్డ వరకు, ఎమ్మార్వో ఆఫీస్ నుండి ఓల్డ్ ఆర్డీవో ఆఫీస్ వరకు పూర్తిగా లైటింగ్ ఏర్పాట్లు చేయాలని సూచన**



**సంగారెడ్డి , డిసెంబర్ 23 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** రాబోయే ఫతే ఖాన్ దర్గా ఉర్సు ఉత్సవాల కోసం ఏర్పాట్ల పై సమీక్ష హిందూ , ముస్లిం, క్రిస్టియన్ల పండుగలు ఏవైనా నేను నాన్ పొలిటికల్ గా పాల్గొంటాను, నా సహకారం అందిస్తాను ... కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది కాబట్టి, నేను సంగారెడ్డి పట్టణానికి చెందిన వాడిని కాబట్టి ఇక్కడకు వచ్చాను.... ఉర్సు ఉత్సవ కమిటీ ఆధ్వర్యం లో ఏర్పాట్లు జరుగుతాయి. వారికి నా సహకారం ఉంటుంది .... అనధికారికంగా నేను ఏం చేయాలో చేస్తాను, అధికారికంగా ప్రభుత్వం తరపున ఏర్పాట్లు పక్కా గా జరగాలి... ఉర్సు సందర్భంగా ఫతే ఖాన్ దర్గా తో పాటు పరిసరాలు అంతటా, నాల్సాబ్ గడ్డ నుండి పాత బస్టాండ్ వరకు, జేసీ ఇంటి నుండి ఫతే ఖాన్ దర్గా వరకు, దర్గా ఉన్న కాలనీ లో పూర్తిగా లైటింగ్ ఏర్పాట్లు చేయాలని సూచన... లైటింగ్, టెంట్, సౌండ్ జెనరేటర్, పెయింటింగ్, మొబైల్ టాయిలెట్స్ కావాలని కోరిన ఉత్సవ కమిటీ నాయకులు... లైటింగ్, టెంట్, సౌండ్ లాంటి ఏర్పాట్లు మున్సిపల్ అధికారులు చేస్తారని పెయింటింగ్ తో పాటు మూడు నుండి నాలుగు వేల మందికి భోజన ఏర్పాట్లు తన స్వంత ఖర్చులతో చేస్తానని తెలిపిన జగ్గారెడ్డి...మంత్రి దామోదర, ఇంఛార్జ్ మంత్రి వివేక్, స్థానిక ఎంపి, స్థానిక ఎమ్మెల్యే కు, టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి కి అధికారికంగా ఆహ్వానాలు అందించాలని వక్ఫ్ బోర్డు అధికారులకు సూచన.... జనవరి నెల 6 వ తేదీ వరకు ఏర్పాట్లు అన్ని పూర్తి కావాలని . 6 వ తేదీన తాను విజిట్ చేస్తానని, అప్పటివరకు ఏర్పాట్లు పూర్తి కావాలి ....దర్గా లో తొలగించిన సేవ చేసే ఇద్దరు వ్యక్తులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ కు సూచించిన జగ్గారెడ్డి ...ఫతే ఖాన్ దర్గా కు పర్మినెంట్ సౌకర్యాలు ఎం కావాలో ఒక డిజైన్ తయారు చేయండని అధికారులు, దర్గా కమిటీ కి సూచించిన జగ్గారెడ్డి.... సంగారెడ్డి కి సీఎం రేవంత్ రెడ్డి వచ్చినప్పుడు వినతి పత్రం ఇచ్చి , అప్పుడే నిధులు విడుదల చేయిస్తానని తెలిపిన జగ్గారెడ్డి ... ఫతే ఖాన్ దర్గా తో పాటు సిఎస్ఐ చర్చ్, వైకుంఠ పురం, మహేశ్వర శర్మ జ్యోతిర్వాస్తు విద్యా పీఠం కు సైతం సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భం లో నిధులు ఇప్పిస్తానని తెలిపిన జగ్గారెడ్డి... సంగారెడ్డి ఫతే ఖాన్ దర్గా, సదాశివ పేట మహబూబ్ భాష దర్గా కమిటీ లు త్వరలో నియమించుమని సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి కి, వక్ఫ్ బోర్డు చైర్మెన్ అజ్మతుల్లా కు చెప్పానని, త్వరలో నియామకాలు పూర్తవుతాయని స్పష్టం చేసిన జగ్గారెడ్డి .

# ప్రయారిటీ రంగాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

## డిఆర్ఓ పద్మజారాణి రుణాల లక్ష్యాల సాధనపై సమీక్ష



**సంగారెడ్డి, డిసెంబర్ 23 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**సంక్షేమ, ప్రయారిటి రంగాలకు నిర్దేశించిన రుణ లక్ష్యాలను బ్యాంకులు తప్పనిసరిగా సాధించాలని జిల్లా రెవెన్యూ అధికారి పద్మజారాణి బ్యాంకర్లకు సూచించారు. డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ మరియు డిస్ట్రిక్ట్ లెవెల్ రివ్యూ కమిటీ సమావేశం మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిఆర్ఓ అధ్యక్షతన నిర్వహించారు.

ఈ సమావేశంలో ఆర్బీఐ ఏజీఎం లక్ష్మీ శ్రావ్య, నాబార్డ్ ఏజీఎం ఎం.వి. కృష్ణ తేజ, డీసీసీబీ బ్యాంక్ సీఈఓ శ్రీనివాస్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ నర్సింగ్ రావు, సంక్షేమ శాఖల అధికారులు, డీఆర్డీఏ, డీఐసీ, తదితర శాఖల అధికారులు, అన్ని బ్యాంకుల నియంత్రణాధికారులు పాల్గొన్నారు. సెప్టెంబర్ 2025 నాటికి పంట రుణాలు రూ.1509.73 కోట్లు (86.29%), మొత్తం వ్యవసాయ రుణాలు రూ.2681.34 కోట్లు (78.67%), ప్రయారిటీ రంగ రుణాలు రూ.4715.43 కోట్లు (89.15%), మొత్తం అడ్వాన్సులు రూ.10676.28 కోట్లు (91.09%) అందించినట్టు ఎల్ డీ ఎం.వెల్లడించారు. విద్యా రుణాలు, గృహ రుణాలు, ఎంఎస్ఎంఈ రుణాలు, స్వయం సహాయక సంఘాల రుణాలు తదితర అన్ని రంగాల వారీగా లక్ష్యాలు, సాధించిన పురోగతిని బ్యాంకు నియంత్రణాధికారులతో క్లుప్తంగా చర్చించారు.పద్మజా రాణి మాట్లాడుతూ,ప్రభుత్వ శాఖలు, బ్యాంకులు సమన్వయంతో పనిచేస్తేనే జిల్లాలో ఆర్థిక అభివృద్ధి, సంక్షేమ పథకాల లక్ష్యాల సాధన సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆర్బీఐ ఏజీఎం లక్ష్మి శ్రావ్య మాట్లాడుతూ,వ్యవసాయం, ఎంఎస్ఎంఈ (ముద్ర)తో సహా అన్ని ప్రయారిటీ రంగాల్లో రుణాల మంజూరును మరింత పెంచాలని బ్యాంకర్లకు సూచించారు. బ్యాంకులకు కేటాయించిన గ్రామాలలో జనసురక్ష పథకాలైన పిఎంజెడివై , పిఎంజేజెబివై , పిఎంఎస్బివై , అటల్ పింఛన్ యోజన లలో నమోదు ప్రక్రియను నిరంతరం కొనసాగించి, ఎక్కువ మంది లబ్ధిదారులను చేర్చాలని తెలిపారు.అదేవిధంగా రీ-కెవైసీ, ఆపరేటివ్ ఖాతాలు అంశాలపై కస్టమర్లకు అవగాహన కల్పించాలని, అలాగే కస్టమర్లు, ప్రభుత్వ శాఖలకు సంబంధించిన పెండింగ్ లో ఉన్న క్లెయిమ్ చేయని ఖాతాలను తక్షణమే క్లియర్ చేయాలని అన్ని బ్యాంకులకు సూచించారు. నాబార్డ్ ఏజీఎం కృష్ణ తేజ మాట్లాడుతూ, వ్యవసాయ మౌలిక వసతుల రుణాలు, కిసాన్ క్రెడిట్ కార్డు , పశు పోషణ, మత్స్యకార రుణాలు వంటి రంగాల్లో అర్హులైన లబ్ధిదారులకు రుణాల మంజూరును పెంచాలని బ్యాంకర్లకు సూచించారు.



## సదాశివపేట పట్టణం లోని ఊబ చెరువు లో చేప పిల్లల విడుదల చేసిన టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి

సంగారెడ్డి, డిసెంబర్ 23, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :- సదాశివపేట పట్టణం లోని ఊబ చెరువు లో మంగళవారం టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మత్స్య సహకార శాఖ మంత్రి వాకిటి శ్రీహరి నేతృత్వం లో రాష్ట్రం లో మత్స్య పరిశ్రమ అభివృద్ధికి, పరిశ్రమ పై ఆధార పడ్డ కులాల అభివృద్ధి కోసం ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. భవిష్యత్ లో మత్స్య పరిశ్రమ పై ఆధారపడ్డ కులాలకు మరిన్ని సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమం లో ఊబ చెరువు సొసైటీ చైర్మెన్ హనుమంత్, నాయకులు శంకర్,సిడిసి చైర్మెన్, సదాశివపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రామ్ రెడ్డి, సదాశివపేట మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ, మండల కాంగ్రెస్ నాయకులు సిద్దన్న, పిల్లోడి విశ్వనాథ్, ఆశిరెడ్డి పాల్గొన్నారు.

## కిష్టాపూర్ పాఠశాలను సందర్శించిన నూతన సర్పంచ్ చుక్క హిమబిందు శ్రీశైలం



తూప్రాన్ ప్రజాజ్యోతి డిసెంబర్ 23 తూప్రాన్ మండలంలోని కిష్టాపూర్ గ్రామ నూతన సర్పంచ్ చుక్క హిమబిందు శ్రీశైలం గారు సోమవారం కిష్టాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి భోజన నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాల అభివృద్ధి విషయమై సర్పంచ్ హిమబిందు శ్రీశైలం ఉపాధ్యాయులతో చర్చించి పలు సలహాలు, సూచనలు చేశారు. పాఠశాల సర్వాంగ అభివృద్ధికి తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.అదేవిధంగా రాబోయే గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలోని విద్యార్థులందరికీ స్పోర్ట్స్ యూనిఫాంలు అందజేస్తామని ప్రకటించడం పట్ల విద్యార్థులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే నర్సింలు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రవి, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మెదక్ కేతడ్రల్

### క్రిస్మస్ వేడుకలకు 500 మందితో పటిష్ట బందోబస్తు

### కమాండ్ కంట్రోల్ ఏర్పాటు, సీసీ కెమెరాల ద్వారా నిఘా

### ఆకతాయిలపై షీ టీం, మఫ్టీ పార్టీలతో ప్రత్యేక నిఘా

### జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు



మెదక్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 23: క్రిస్మస్ వేడుకల సందర్భంగా మెదక్‌లోని ప్రసిద్ధ మెదక్ చర్చ్‌ను భారీ సంఖ్యలో భక్తులు సందర్శించనున్న నేపథ్యంలో శాంతిభద్రతలు కాపాడేందుకు పోలీస్ శాఖ విస్తృత ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు తెలిపారు. పోలీస్ సిబ్బందిని 4 సెక్టార్లుగా, మూడు షిఫ్ట్‌లుగా విభజించి, నిరంతర పర్యవేక్షణలో మొత్తం 496 మంది అధికారులు, సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు విధులు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఇందులో డీఎస్పీలు - 4,సీఐలు - 12,ఎస్సైలు - 47,ఏఎస్సైలు - 31,హెడ్ కానిస్టేబుళ్లు - 46,పోలీస్ కానిస్టేబుళ్లు - 185,హోంగార్డులు -87, 3క్యూఆర్టీ బృందాలు - 51 మంది, 3 రోప్ పార్టీలు - 33 మంది ఉన్నట్లు తెలిపారు.ఈ బందోబస్తును కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా సీసీ కెమెరాల సహాయంతో నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. జాతరకు వచ్చే భక్తులు తమ వాహనాలను ఎక్కడపడితే అక్కడ నిలపకుండా, పార్కింగ్‌కు కేటాయించిన స్థలాల్లోనే నిలపాలని సూచించారు. అలాగే తమతో తీసుకువచ్చే వస్తువులను జాగ్రత్తగా ఉంచుకోవాలని, అపరిచితులను నమ్మి విలువైన వస్తువులు ఇవ్వకూడదని సూచించారు.జాతరలో ఆకతాయిల నియంత్రణ కోసం షీ టీమ్‌లు, మఫ్టీ పార్టీలతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎవరైనా చిన్నారులు తప్పిపోయినట్లయితే చర్చ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పోలీస్ కంట్రోల్ రూమ్‌లో సమాచారం ఇవ్వాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. భద్రతలో భాగంగా బీడీ టీమ్‌లు, డాగ్ స్క్వాడ్‌లు మోహరించామని, భద్రత విషయంలో ఎలాంటి రాజీ లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామని తెలిపారు. చివరగా జిల్లా ప్రజలకు ఎస్పీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్ మహేందర్, డియస్పి లు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్, రంగా నాయక్, సీఐ లు, ఎస్సై లు సిబ్బంది పాల్గొన్నారు.

# నర్సాపూర్ వేదికగా బిఆర్ఎస్ విజయోత్సవం

## బీఆర్ఎస్ సర్పంచులకు ఆత్మీయ సన్మానం

శివ్వంపేట ప్రజాజ్యోతి,డిసెంబర్ 23: మెదక్ జిల్లా నియోజకవర్గ కేంద్రం నర్సాపూర్ పట్టణ శివారులోని సాయి కృష్ణ గార్డెన్స్‌లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన నూతన సర్పంచులు, ఉపసర్పంచులు,వార్డు సభ్యులకు ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని నేడు 24వ తేదీ ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు శివ్వంపేట మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వై.రమణ గౌడ్



మంగళవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి,సిద్ధిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు, నర్సాపూర్ శాసనసభ్యురాలు వాకిటి సునీత లక్ష్మారెడ్డి హాజరవుతారని ఆయన పేర్కొన్నారు.శివ్వంపేట మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో పార్టీ బలపరిచిన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు తప్పనిసరిగా హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతి నిధులు, ముఖ్య నేతలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఘనంగా నిర్వహించేందుకు సహకరించాలని రమణ గౌడ్ కోరారు.

## రైతు కన్నీరు.. దేశానికి ముప్పు!.

కల్హే ర్. 23. డిసెంబర్ ప్రజా జ్యోతి. సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన మండల కేంద్రమైన కల్హే ర్ లో రైతు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నా గిట్టుబాటు ధర లేక రైతన్నలు ఆత్మహత్య చేసుకుంటుండటం కలిచివేస్తోంది. అప్పుల ఊబిలో పడి ఏటా వేల సంఖ్యలో చనిపోతుండటం ఆందోళనకరం. లోకానికి అన్నం పెట్టేవాడు ఆకలి, అవమానంతో ప్రాణాలు వదులుతుంటే 'జై కిసాన్' జై జవాన్ అనే నినాదం పలికించిన ఆనాటి ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి ఆత్మకు శాంతి కలుగుతుందని. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు రైతు మనుగడ కొరకు మొదటి మెట్టుగా కాపాడుకోవాలని శాస్త్రీయ పద్ధతుల్లో అనుసంధానం. సాంకేతిక తో కూడిన వ్యవసాయ పనులన్నీ ఖర్చు తడిసి మోపుడు అవుతుందని. సేంద్రియ ఎరువుల ధరలు ఆకాశం కందుతున్నాయని సరియైన వాతావరణ అనుకూలించక పోతే పూర్తి నష్టం కేవలం రైతే భరించాల్సి వస్తుందని ఇటువంటి రైతులకు ఏ ర్ భీమా కూడా గ్రూప్ వైస్ ఉండడం వలన రైతులు భారీగా నష్టపోతున్నారని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. మనల్ని వెక్కిరిస్తోంది.

## డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఇంట్లో ఐటీ దాడులు

కల్హే ర్. 23. డిసెంబర్ ప్రజా జ్యోతినారాయణఖేడ్ నియోజకవర్గం బల్గాం చల్మతండాలో మంగళవారం ఐటీ దాడులు నిర్వహించారు.మల్కాజిగిరి డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ మూడ్ కిషన్ అక్రమాస్తులపై అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు.కిషన్ నాయక్ స్వగ్రామం బల్గాం చల్మతండా. తండాలో కిషన్ నాయక్ నివాసం, నిజాంపేట్ రెవెన్యూ కార్యాలయంలో అధికారుల సోదాలు నిర్వహిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## సీనియర్ ఎస్పీ గా మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు కు పదోన్నతి




మెదక్ (ప్రజాజ్యోతి ) డిసెంబర్ 23: మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు కు సీనియర్ ఎస్పీగా పదోన్నతి కల్పిస్తూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే డిఎస్పీ నరేందర్ గౌడ్, సుభాష్ చంద్రబోస్, ప్రసన్న కుమార్, రంగా నాయక్, సిఐలు, ఎస్సైలతో పాటు పలువురు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.



## దేశ ఆహార భద్రతకు ఆధారం రైతన్న

## రైతుల త్యాగాలు చిరస్మరణీయం

## తూప్రాన్ మండల వ్యవసాయ అధికారి గంగుమల్లు రెడ్డి

**తూప్రాన్ ప్రజా జ్యోతి డిసెంబర్ 23** రైతు దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలాంటివాడని, రైతుల త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని తూప్రాన్ మండల వ్యవసాయ అధికారి గంగుమల్లు రెడ్డి అన్నారు. జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని తూప్రాన్ పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో రైతు దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గంగుమల్లు రెడ్డి మాట్లాడుతూ%ొ% రైతు కృషి వల్లనే దేశానికి ఆహార భద్రత సాధ్యమవుతుందన్నారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబిస్తూ యువత వ్యవసాయ రంగంపై ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థులలో రైతుల పట్ల గౌరవ భావన పెంచడమే రైతు దినోత్సవం నిర్వహించే ప్రధాన ఉద్దేశమని తెలిపారు.రైతులు చేసే సేవలు, వారు ఎదుర్కొనే కష్టాలను ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు రైతుల గొప్పతనాన్ని చాటిచెప్పే కవితలు, ప్రసంగాలు, నాటికలతో ఆకట్టుకున్నారు. అనంతరం విద్యార్థులు సమీప వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి రైతులతో మాట్లాడి వ్యవసాయ పద్ధతులపై అవగాహన పొందారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రామకృష్ణ, అకాడమిక్ డీన్ అశోక్ రెడ్డి, ఐకాన్ ఇంచార్జ్ రాజేష్ రెడ్డి, సీ బ్యాచ్ ఇంచార్జ్ రమేష్, ప్రైమరీ ఇంచార్జ్ కళావతి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## గొర్రెలకు నట్టుల నివారణ మందు వేయించుకోవాలని సూచన.

## కల్హేర్. సర్పంచ్ కోడి గంగారం..

**కల్హే ర్. 23. డిసెంబర్ ప్రజా జ్యోతి.**సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ ఈరోజు పశు వైద్యాధికారి డాక్టర్ గీత ఆధ్వర్యంలో గొర్రెలకున్నట్టల మందు కల్హే ర్ నూతన సర్పంచ్ కూడి గంగారాం ఆధ్వర్యంలో వేయడం జరిగింది. కోడి గంగారం మాట్లాడుతూ గొర్రెలు కలిగిన ప్రతి గొర్ల కురుమ సోదరులు తమ తమ జీవాలకు రక్షణ కొరకు నట్టల నివారణ మందులు కచ్చితంగా పెంచుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారులు సిబ్బంది ఉప సర్పంచ్ పెరుమళ్ళ మహేష్ పాల్గొన్నారు.



# హెల్మెట్లు బరువుకాదు బాధ్యత

## - సిఐ సుమన్ కుమార్




కొండాపూర్ ప్రజా జ్యోతి వాహనదారులు ప్రాణ భద్రతే ప్రధాన లక్ష్యంగా బావించి రోడ్డు ప్రమాదాల వలన జరుగుతున్న ప్రాణనష్టాలను నివారించాలనే ఉద్దేశంతోనే ప్రతి ఒక్కరు హెల్మెంట్లు ధరించాలని సిఐ సుమన్ కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ హెల్మెంట్ ఒక బరువుకాదు , బాధ్యత అని , ఆబాధ్యత మనకోసమే కాకుండ మన కుటుంబం కోసం కూడ అని అన్నారు. మీ కుటుంబం మీకోసం ఎదురుచూస్తోందని , వారి ఆనందం భవిష్యత్తు మీ భద్రతపై ఆధారపడి ఉందని పేర్కొంటు ప్రతి ఒక్కరు హెల్మెంట్ ధరించి నిండు నూరేళ్ల ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు. నిర్లక్ష్య డ్రైవింగ్ చేయడం వలన మీతో పాటు ఎదుటివారి కుటుంబం కూడ రోడ్డున పడుతుందని , అలాగే హెల్మెంట్ లేకుండ ప్రయాణించడం ఎంత ప్రమాదకరమో ప్రజలు గ్రహించాలని సూచిస్తూ , ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోయిన సంఘటనలను వివరించారు. పోలీస్‌శాఖ ప్రజల మేలుకోసమే ఎన్నో చర్యలు తీసుకుంటున్నప్పటికి ప్రజల్లో చైతన్యం రానిదే ప్రమాదాలను పూర్తిగా నివారించడం సాధ్యంకాదని తెలిపారు. ఇది పోలీసుల ఆంక్షకాదు , భద్రత మాత్రమేనని స్పష్టం చేశారు. ప్రతి వాహనదారుడు నాణ్యమైన హెల్మెంట్‌ను ధరించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే డ్రంక్ అండ్‌డ్రైవ్ , రాష్‌డ్రైవింగ్ వంటి ప్రమాదకర చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే జైలుశిక్ష కూడ విధిస్తామని హెచ్చరించారు.

# యువ నాయకత్వానికి పట్టం

## చెంది నూతన సర్పంచిగా గైనిబైటి ప్రవీణ్ గౌడ్



**శివ్వంపేట ప్రజాజ్యోతి డిసెంబర్ 23 :** గ్రామస్తుల ఆశీర్వాదంతోనే తాను సర్పంచిగా విజయం సాధించానని మెదక్ జిల్లా శివ్వంపేట మండలం చెంది గ్రామ నూతన సర్పంచ్ గైనిబైటి ప్రవీణ్ గౌడ్ అన్నారు. ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా పోటీ చేసి సర్పంచిగా గెలుపొందడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఎన్నికల సమయంలో గ్రామ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని తప్పకుండా నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. యువకుడైన తనను నమ్మి సర్పంచిగా గెలిపించిన చెంది గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని అన్నారు. చెంది గ్రామ పంచాయతీని ప్రతి ఒక్కరి సహకారంతో ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని చెప్పారు. గ్రామంలోని అన్ని సమస్యల పరిష్కారానికి ప్రజల సహకారంతో ముందుకు సాగుతూ సేవలు అందిస్తానని తెలిపారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని, పరిష్కారానికి నిజాయితీగా కృషి చేస్తానని ప్రవీణ్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా నర్సాపూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి కి, బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, వాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# వంద శాతం గ్రౌండింగ్ లక్ష్యం

**మంజూరు అయిన ప్రతీ ఇల్లు నిర్మాణం**

**ఇందిరమ్మ లబ్ధిదారుల ఖాతాలో వారం చెల్లింపులో భాగంగా 6.46 కోట్ల రూపాయలు జమ**

**4,529 మంది లబ్ధి దారులకు 90 కోట్ల రూపాయలు చెల్లింపులు**

**హౌసింగ్ పీడీ మాణిక్యం**



**మెదక్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 23:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక పథకమైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో జిల్లాలో వివిధ దశల్లో ఉన్న 509 మంది లబ్ధిదారులకు ఈ వారం రోజులుల్లో 6.46 కోట్ల రూపాయలు లబ్ధిదారుల బ్యాంక్ అకౌంట్లో జమ అయినట్లు హౌసింగ్ పీడీ మాణిక్యం మంగళవారం ప్రకటనలో తెలిపారు. 4,529 మంది లబ్ధి దారులకు ఇప్పటికే సుమారుగా 90 కోట్ల రూపాయలు చెల్లింపులు జరిగాయన్నారు. మెదక్ జిల్లా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై హౌసింగ్ పీడి మాణిక్యం మాట్లాడుతూ గూడు లేని నిరుపేదలను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నాణ్యతతో కూడిన ఇందిరమ్మ ఇంటిని లబ్ధిదారులు నాణ్యత తో నిర్మించుకోవాలన్నారు. వివిధ దశలలో నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. నిరుపేదలకు కనీస నివాస గృహం ఉండాలన్న సంకల్పం తో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణలు జిల్లా లో వంద శాతం త్వరగా పూర్తయ్య దిశగా ముందుకు పోతున్నామన్నారు.



## విద్యార్థులకు ఆత్మరక్షణ కొరకు కరాటే అవసరం. ప్రిన్సిపాల్ కే సత్యయ్య

**అల్లాదుర్గం డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి)** విద్యార్థులకు ఆత్మ రక్షణ కోసం కరాటే అవసరమని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కే సత్యయ్య అన్నారు. అల్లాదుర్గం సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీమతి రేణుక రెడ్డి సౌజన్యం తో ప్రభుత్వ జూనియర్ కళాశాల అల్లాదుర్గం విద్యార్థులకు కరాటే శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం నాడు, కళాశాల ఆవరణలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య శిక్షకులుగా జాతీయ కరాటే ఛాంపియన్ బాగయ్య వ్యవహరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకునే విద్యార్థులకు చదువుతోపాటు ఆత్మ రక్షణ కొరకు, జీవితంలో తనను తాను సంరక్షించుకొని ధైర్యం పొందే విధంగా తయారు చేయాలని సంకల్పంతో కరాటే శిక్షణ ముఖ్యంగా విద్యార్థినిల కొరకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయటం జరిగిందన్నారు.ఈ కార్యక్రమం వారం లో ప్రతి బుధవారం, శనివారం, లలో కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న సర్కిల్ ఇన్స్పెక్టర్ గారికి శిక్షకులు బాగయ్య గారికి, తల్లిదండ్రుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కళాశాల అధ్యాపకులు తుకారం, శ్యామ్ రావు, రవికుమార్ ,రవీందర్, నరసింహారెడ్డి, శివకుమార్,శంకర్ తో పాటు విద్యార్థిని, విద్యార్థులు లు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగుతో సుస్థిర ఆదాయం
## వ్యవసాయ అధికారిణి దీపిక



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి):** ఆయిల్ పామ్ సాగుతో రైతులకు సుస్థిర ఆదాయం చేకూరుతుందని మండల వ్యవసాయ అధికారిణి దీపిక అన్నారు. మండల పరిధిలోని మల్పర్తి గ్రామంలో మంగళవారం ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ రైతు శంకరయ్యకు చెందిన 3.20 ఎకరాల వ్యవసాయ క్షేత్రంలో వ్యవసాయ అధికారిణి దీపిక, ఆయిల్ పామ్ కంపెనీ ప్రతినిధులతో కలిసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం భారీగా సబ్సిడీలను అందిస్తోందని తెలిపారు. సుమారు 200 రూపాయల ఉన్న ఒక్కో మొక్కను, ప్రభుత్వం కేవలం 20 రూపాయలకే రైతులకు అందజేస్తున్నట్లు వివరించారు. అలాగే, డ్రిప్ పరికరాల ఏర్పాటులో ఎస్సీ, ఎస్టీ రైతులకు 100 శాతం, జనరల్ రైతులకు 90 శాతం వరకు రాయితీ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయిల్ పామ్ పంట సాగు చేయడం ద్వారా రైతులు తక్కువ శ్రమతో మెరుగైన రాబడి పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి గొప్ప అవకాశం ఉంటుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఆమెతో పాటు హార్టికల్చర్ అధికారి సంతోష్, లీవ్ ఫామ్ రిసోర్సెస్ కంపెనీ ప్రతినిధి అజయ్, రైతు రక్షణ సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్, రైతులు పాల్గొన్నారు.

# శివ్వంపేట మండలంలో కొలువుదీరిన నూతన సర్పంచులు

### గ్రామపంచాయతీల్లో పాలకమండలి ప్రమాణ స్వీకారం

**శివ్వంపేట ప్రజాజ్యోతి డిసెంబర్ 23 :** ఇటీవల నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన నూతన సర్పంచులు,ఉపసర్పంచులు,వార్డు సభ్యులు గ్రామపంచాయతీల్లో కొలువుదీరారు.ఈ సందర్భంగా ఆయా గ్రామపంచాయతీల్లో పాలకమండలి సభ్యులతో కలిసి అధికారికంగా పదవీ ప్రమాణ స్వీకారం చేశారు.ప్రమాణ స్వీకారం అనంతరం నూతన సర్పంచులు తమ పదవి బాధ్యతలను స్వీకరించారు. అల్లిపూర్‌లో పిట్ల కుమార్,కొత్తపేటలో నిగడబోయిన రాములు,లింగోజిగూడలో బాసంపల్లి అమృత,పిల్లుట్లలో బుర్ర మురళి గౌడ్,రత్నాపూర్‌లో కడెంగారి ఆంజనేయులు,తిమ్మాపూర్‌లో గుణంగారి రాజు,చిన్న గొట్టిముక్కులలో సింగేపల్లి నారాయణరావు,టీ.దేవమ్మగూడెంలో లకావత్ తేజస్విని,చెన్నాపూర్‌లో ఆకుల కొమురయ్య,పెద్ద గొట్టిముక్కులలో మోకాళ్ల నవీన్,గోమారంలో కుమ్మరి హైమావతి,బిజిలీపూర్‌లో కుక్కల పెంటమ్మ, గంగాయపల్లిలో సాయిలు,దొంతిలో మౌనిక,గుండ్లపల్లిలో మమత యాదవ్, కొంతంపల్లిలో చింతల విజయ వెంకటరామిరెడ్డి, దంతాన్‌పల్లిలో గజేంద్రుల మమత, పోతులబోగూడలో పుష్ప, పాంబండలో నాయిని సమతారెడ్డి, భీమ్లా తండాలో లక్ష్మీ దుర్గ,ఉసిరికపల్లిలో నవారు సుజాతరెడ్డి,ఏదుల్లాపూర్‌లో కల్లూరి హనుమంతరావు,మాగ్దుంపూర్ లో సోము కృష్ణవేణి, చెందిలో గైనబైటి ప్రవీణ్ గౌడ్,శివంపేటలో రాజీపేట వెంకటేశ్వర్,గూడూరులో బ్యాగరి నర్సయ్య,సర్పంచులుగా ప్రమాణ స్వీకారం చేశారు.సర్పంచులతో పాటు ఉపసర్పంచులు, వార్డు సభ్యులతో ప్రత్యేక అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమం సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయాలను రంగులు,పూలతో సుందరంగా ముస్తాబు చేశారు.గ్రామాభివృద్ధికి కృషి చేస్తామని నూతన సర్పంచులు ఈ సందర్భంగా తెలిపారు.



# గ్రామాన్ని అభివృద్దే నా లక్ష్యం
# నూతన సర్పంచ్ శ్రీనివాస్ రావ్



**సిర్గాపూర్ డిసెంబర్ 23(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ నూతన సర్పంచ్ శ్రీనివాస్ రావు మంగళవారం పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ...గ్రామ అభివృద్ధి లక్ష్యంగా అట్టడుగు వెనుకబడిన కులాలు అభివృద్ధి చెందాలని గ్రామంలో వడ్డెర కాలనీలోని అవసరమైన చోట సీసీ రోడ్స్, డ్రైనేజీలు, అలాగే మినీ వాటర్ ట్యాంకులను ఏర్పాటు చేస్తామని మొదట నాలుగు తీర్మాన్ని చేయటమైనదని సర్పంచ్ తెలిపారు. కాకంబాయి వద్ద మినీ వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేస్తామని తీర్మానించారు. మహాదేవ్ మందిర్ వెనకాల గల కాలనీలో ఉన్న వాటర్ సమస్య తీర్చడానికి అవసరమైన ఏర్పాటు చేస్తామని తెలిపారు. గ్రామంలో రోడ్ల వెంబడి రోడ్డుపై పారుతున్న మురికి నీటిని నివారించడానికి అవసరమైన చోట ఇంకుడు గుంతలు ఏర్పాటు చేస్తామని మరిన్ని సమస్యల కోసం సమయంతో పాటు అభివృద్ధి చేస్తానని తెలిపారు. గతంలో గ్రామ పంచాయతీకి పది తండాలు కలుపుకొని ఉండేదని దానిని దృష్టిలో ఉంచుకొని నూతనంగా కస్తూర్బా వసతి గృహం, అలాగే ఉర్దూ మీడియం భవనం ఏర్పాటు చేయడమైందని, ఈ రెండిటినీ కట్టడానికి భూమి గ్రామంలో లేకపోవడంతో తన సొంత నిధులతో భూమిని సేకరించి ఈ రెండిటికి కేటాయించడం జరిగిందన్నారు. గ్రామంగా ఉన్న గ్రామ పంచాయతీని మండల కేంద్రంగా ఏర్పాటు చేయడంలో తమ వంతు కృషి ఉందని తెలిపారు. మండల కేంద్రానికి కావాల్సినవి ఇంకా ఎన్నో ఉన్నాయని మండలంలో జూనియర్ కాలేజీ ఏర్పాటు కావాల్సి ఉందని, 30 పడకల ఆసుపత్రి ఏర్పాటుకు కూడా తన వంతు కృషి చేస్తానన్నారు. సిర్గాపూర్ గ్రామ పంచాయతీకి ఎంపీ సురేష్ కుమార్ శెట్కర్, అలాగే ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి సహకారం ఎంత ఉందని వారు మనకు ముందుకు సాగేందుకు సహకరిస్తున్నందుకు వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఎంపీ ఎమ్మెల్యేల సహకారంతో గ్రామ అభివృద్ధిలో ముందుకు దూసుకెళ్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పనిచేయడానికి మనమందరం కలిసికట్టుగా ఉండాలని తెలిపారు. మన గ్రామంలో ఎంపీ ఎమ్మెల్యే నుండి జరగాల్సిన పనులు చేసుకోవాల్సిన పనులు వారి సహకారం మనకు ఎల్లప్పుడు గ్రామ అభివృద్ధికి వారు కృషి చేస్తున్నారని తెలిపారు. తన గెలుపుకు సహకరించిన సిర్గాపూర్ గ్రామ ప్రజలకు ముఖ్యంగా గ్రామంలో కష్టపడి నాకు సర్పంచ్ పదవి దక్కినందుకు మీ అందరి కృషి ఎంతైనా ఉందని ఇది మీ అధికారమని మీరే సర్పంచులని తెలిపారు. గ్రామంలో ఏ సమస్య వచ్చినా గ్రామ పంచాయతీలో నేను ఎల్లప్పుడూ ఉంటానని సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. గెలిచిన వార్డు మెంబర్లు సహకారంతో గ్రామంలో ఏ వార్డులో సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. సర్పంచులు నేనొక్కడినే కాదు గెలిచిన వాడు మెంబర్లు కూడా సర్పంచులే అనే బాధ్యతతో తీసుకుని ప్రజా సమస్యలకై పోరాడుదాం అని తెలిపారు. గెలుపుకు కృషి చేసిన వారు గ్రామ పెద్దలు మనీష్ పాటిల్, కళ్యాణ్ రావు పాటిల్, సంజీవన్ రావు, యాదవరావు, కిషోర్ రావు, రామ్ చందర్, జమీల్, గ్రామంలోని వివిధ సంఘాలు ముఖ్యంగా ఛత్రపతి శివాజీ యూత్, అంబేద్కర్ యువజన సంఘం, మైనార్టీ యువజన సంఘం, గౌడ సంఘం, చాకలి సంఘం, రజక సంఘం, గ్రామంలోని వివిధ సంఘాల నాయకులకు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.



## కాంగ్రెస్‌లో చేరిన గోపులారం సర్పంచ్ మహేశ్వరి సతీష్

### కోనాపూర్ సర్పంచ్ మహేశ్వరి కొమురయ్య

### జగ్గారెడ్డి ఆధ్వర్యంలో గ్రామాభివృద్ధికి కొత్త దిశ

**కొండాపూర్ ప్రజా జ్యోతి** చేర్ల గోపులారం గ్రామ సర్పంచ్ మహేశ్వరి సతీష్ ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఘన విజయం సాధించి గ్రామస్తుల ప్రశంసలు పొందిన అనంతరం టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి పేద కుటుంబానికి చేరాలన్నారు. గ్రామ అభివృద్ధిలో సర్పంచ్ పాత్ర అత్యంత కీలకమని, చేర్ల గోపులారం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించాలని ఆకాంక్షించారు. గ్రామానికి అవసరమైన అభివృద్ధి నిధులు అందజేస్తామని తెలిపారు

## సర్పంచ్ వెంకట్ గౌడ్‌ను సన్మానించిన యూత్ సభ్యులు



**కొల్చారం (ప్రజాజ్యోతి) డిసెంబర్ 23:** అప్పాజీపల్లి నూతన సర్పంచ్ వెంకట్ గౌడ్ ను పోతంశెట్టిపల్లి యూత్ సభ్యులు శాలువా తో మంగళవారం ఘనంగా సన్మానించారు. మండలంలోని అప్పాజీపల్లి గ్రామ సర్పంచ్ గా నూతనంగా భారీ మెజార్టీతో గెలుపొందిన నాయిని వెంకట్ గౌడ్ (గజిని) ని సన్మానించారు. యువత కు అన్ని విధాలుగా ముందుండి నడిపించే మీకు భవిష్యత్ లో మరిన్ని విజయాలు చేకూరాలని ఆకాక్షించారు. దుర్గేష్, గడ్డమిది శ్రీను, మహేష్,బ్రహ్మం, నాగరాజు, పోనేష్, ప్రదీప్, రాజు తదితరులు ఉన్నారు.

## క్రైస్తవులకు ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు

**తూప్రాన్ ప్రజా జ్యోతి డిసెంబర్ 23**



క్రైస్తవ సోదరులకు ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లోక రక్షకుడైన యేసుక్రీస్తు మానవాళి పాపాలను తొలగించేందుకు కన్యక గర్భమున జన్మించాడని తెలిపారు. సమస్త ప్రాణులపై అపారమైన ప్రేమను చాటిన యేసు కరుణామయుడిగా నిలిచారని పేర్కొన్నారు. ఆయన బోధించిన ప్రేమ, క్షమ, త్యాగ మార్గాన్ని క్రైస్తవులు అనుసరించాలని పిలుపునిచ్చారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా కేక్ కటింగ్, నిర్వహించడం ఆనందకరమని తెలిపారు. ఈ పండుగ ద్వారా సామాజిక ఐక్యత, సౌహార్దం మరింత బలపడుతుందని పేర్కొన్నారు.

## గ్రామ నూతన పాలక గ్రామపంచాయతీ సభ్యులకు సన్మానించిన పార్లమెంట్ సభ్యులు. సురేష్ శెట్కర్. శాసనసభ్యులు. డాక్టర్. పి. సంజీవరెడ్డి





కల్హేర్. 23. డిసెంబర్ (ప్రజా జ్యోతి..ఈ సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్ గ్రామపంచాయతీ నూతన పాలకవర్గ సభ్యులను జహీరాబాద్ పార్లమెంట్ సభ్యుడు సురేష్ కుమార్ శెట్కార్... నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవరెడ్డి సన్మానం రాష్ట్ర యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ రాకేష్ శెట్కర్ నాయకులను మర్యాదపూర్వకంగా కలవడం మరియు సన్మానం చేశారు. తిరిగి గెలుపొందిన అందరిని ఎంపి. సురేష్ శెట్కర్ శాలువా లతో సన్మానం చేశారు. సర్పంచ్ కోడి గంగారం, ఉప సర్పంచ్ పెర్మండ్ల మహేష్, సభ్యులు పి. సంజీలు, పి. శంకర్, కే. సుమలత, ఎస్. సవిత, జి. సకిరాబేగం, ఎమ్. చెంద్రకళ,ఎస్. జనార్దన్ గౌడ్, ఎమ్. కేషగౌండ, అల్లం ఈశ్వర్, లతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూర్గుల పోచయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి. దేవదాస్, ఎస్. సత్యగౌడ్,మండల మీడియ కోర్డినేటర్, చాంద్, లతో పాటు పి. నర్సింలు,రఘు వీర్, హన్మాండ్లు, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ పార్టీ వార్డ్ సభ్యులు,నాయకులు

### గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ ఇఫ్కో డైరెక్టర్ యం. దేవేందర్ రెడ్డి



**మెదక్ (ప్రజాజ్యోతి ) డిసెంబర్ 23:** మెదక్ మండలం చీపూర్ దుబ్బ గ్రామ పంచాయతీ మేటకడి తండా,నైల తండా కాంగ్రెస్ పార్టీ మద్దతు దారులుగా పోటీ చేసి , గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన వార్డ్ సభ్యులు బాధ్య నాయక్, దేవులా నాయక్,రవి నాయక్,మాజీ ఎంపిటిసి దూల్య నాయక్, బాల్య నాయక్ లు కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వీరికి మంగళవారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ ఇఫ్కో డైరెక్టర్ యం.దేవేందర్ రెడ్డి గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్, విధానాలు నచ్చక ఆ పార్టీ శ్రేణులు బీఆర్ఎస్ వైపు చూస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి అటకెక్కిందన్నారు. సంక్షేమాన్ని రేవంత్ సర్కారు మరిచిందని పేర్కొన్నా రు. రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ మండల పార్టీ అధ్యక్షులు యమ్ అంజాగౌడ్,మాజీ ఎంపీపీ కిష్టయ్య నాయకులు యాదగిరి, రఘు, భీక్య తదితరులు ఉన్నారు.

## గుండ్లపల్లిలో విద్యుత్ సమస్యల శాశ్వత పరిష్కారానికి అధికారుల హామీ

**శివ్వంపేట ప్రజాజ్యోతి డిసెంబర్ 23:**



శివ్వంపేట మండల పరిధిలోని గుండ్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలో నెలకొన్న విద్యుత్ సమస్యల శాశ్వత పరిష్కారానికి విద్యుత్ శాఖ అధికారులు హామీ ఇచ్చినట్లు గుండ్లపల్లి సర్పంచ్ పెంజర్ల మమత నరసింహ యాదవ్ తెలిపారు. మంగళవారం నాడు విద్యుత్ శాఖ అధికారులు,సిబ్బంది గ్రామాన్ని సందర్శించి సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించినట్లు ఆమె పేర్కొన్నారు. గ్రామపంచాయతీ పరిధిలో 40 విద్యుత్ స్తంభాల మంజూరుకు హామీ ఇచ్చినట్లు తెలిపారు. అలాగే బుడ్డి తలారి ముత్యాలు ఇంటి వద్ద ఉన్న 100 హెచ్‌పి త్రీఫేస్ ట్రాన్స్ఫార్మర్,ఎల్కంటి వినోద్ కుమార్ ఇంటి వద్ద ఉన్న సింగిల్ ఫేస్ బుడ్డి,బోయిన కుమార్ ఇంటి వద్ద ఉన్న బోర్డింగ్ సమస్య,అలాగే కుమార్ ఇంటి నుండి ఆంధ్ర రాములు ఇంటి వరకు ఉన్న 11 కేవీ మెయిన్ లైన్ వైర్ల షిఫ్టింగ్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పార ఈ మేరకు స్పందించిన విద్యుత్ శాఖ ఏఈ నరేందర్,లైన్ ఇన్‌స్పెక్టర్ రాజు, లైన్మెన్ జీవన్ రెడ్డిలు మంగళవారం గుండ్లపల్లి గ్రామాన్ని సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని మెయిన్ లైన్లు, ట్రాన్స్ఫార్మర్లు,వైర్ల షిఫ్టింగ్ తదితర పనులకు సంబంధించి ఎస్టిమేషన్ వేయడానికి అవసరమైన వివరాలు సేకరించినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సత్యనారాయణ,వార్డు సభ్యులు ఉప్పునూతల సత్యనారాయణ గౌడ్, దత్తాత్రేయ గౌడ్,మస్కూరి పరుశురాం, వినోద్ కుమార్,బోలా నరసింహ,మల్లేష్, నక్కలపల్లి కోవా మల్లేష్,కుమార్,మస్కూరి మధు, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.